# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




వినయంలేని విద్య

సుగుణంలేని రూపం

ఉపయోగం కాని ధనం

శౌర్యంలేని ఆయుధం

ఆకలిలేని భోజనం

పరోపకారం చేయని జీవితం వ్యర్థం


తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | శనివారం | 07.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం




# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

## తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ : సీఎం రేవంత్‌రెడ్డి

- పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి
- హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- పోలీస్‌శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం ఏర్పాటు
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్‌ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్






హైదరాబాద్, ప్రజాభూమి

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ మిగతా 2లో...

# ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

- దడపుట్టిస్తున్న బ్లీడింగ్ ఐ వైరస్..
- 15 రోజుల్లో 150 మంది మృత్యువాత
- చికిత్సలేక ఇళ్లలోనే చనిపోతున్న జనాలు





న్యూఢిల్లీ, ప్రజాభూమి

ప్రపంచ దేశాలు 'బ్లీడింగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి నైరుతి కాంగోలో తొలిసారి బయటపడింది. ఈ అంతుచిక్కని వ్యాధి కాంగోలోని క్వాంగో ప్రావిన్సులో మారణహోమాన్ని సృష్టిస్తుంది. కేవలం 15 రోజుల్లో దాదాపు 150 మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో ఆ దేశ ఆరోగ్య అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ జారీ చేశారు. నవంబర్ 10 నుంచి నవంబర్ 25 మధ్య కాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో ఈ మరణాలు సంభవించాయి. అంతుచిక్కని మరణాలను గల కారణాలను అన్వేషించడానికి మిగతా 2లో...

# రాజ్యసభలో కరెన్సీ దూమారం

- కాంగ్రెస్ ఎంపీ సీటు వద్ద రూ. 500 నోట్ల కట్ట
- విచారణకు బీజేపీ డిమాండ్
- సభకు కేవలం రూ.500లతో మాత్రమే వెళ్లా : ఎంపీ అభిషేక్ సింఘ్వీ

2లో





## తెలంగాణ తల్లి విగ్రహం పెడుతుంటే మీకు ఏంటి ప్రాబ్లం?

- సోనియా గాంధీ విగ్రహం కాదు కదా.?
- కేటీఆర్ పై రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శలు

2లో

## గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

- తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం

2లో



## పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న కేసీఆర్

- 8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం
- ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్

హైదరాబాద్, ప్రజాభూమి

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ ఎస్ ప్రజాప్రతి నిధుల తో ఆయన సమా వేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం మిగతా 2లో...




## 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

- ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్
- పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్
- పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

2లో





## వడ్డీ రేట్లు యధాతథం..

- రెపోరేటు 6.50 శాతంగా కొనసాగింపు
- వడ్డీ రేట్లను ప్రకటించిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

2లో

## ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

మొదటిపేజీ తరువాయి

రోగుల నుంచి నమూనాలు సేకరించేందుకు ఒక వైద్య బృందం పాంజీ హెల్త్ జోన్ చేరుకుంది. అక్కడి ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా ప్రకారం. దీని అనారోగ్య లక్షణాలు ఫ్లూని పోలి ఉన్నట్లు తెలిపారు. రోగుల్లో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, దగ్గు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనికి చికిత్స అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులు తమ ఇళ్లలోనే మృత్యువాత పడుతున్నారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఆరోగ్య అధికారులు సమస్యాత్మక ప్రదేశాల్లో జనాల అనారోగ్యంపై నిఘా ఉంచారు. ఇది అంటువ్యాధని, మృతదేహాల దరిదాపుల్లోకి కూడా ఎవ్వరూ రావొద్దంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడి ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి, వైద్య సామాగ్రిని సరఫరా చేయాలని ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా దేశీయ, విదేశీ భాగస్వాముల సహాయం కోరారు. రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. స్థానిక ఎపిడెమియాలజీ ప్రకారం, ఈ వ్యాధి మహిళలు, పిల్లలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొంది. మరణాల సంఖ్య వేగంగా పెరుగుతోందని, ఒక్క నవంబర్ 25వ తేదీన దాదాపు 67 మరణాలు నమోదైనట్లు అక్కడి ఆరోగ్య అధికారులు వెల్లడించారు. చైనా నుంచి శరవేగంగా ప్రపంచ దేశాలకు ప్రయాణించిన కోవిడ్ -19 వ్యాప్తితో కోట్లాది మంది ప్రాణాలు వదిలారు. కాంగోలో విజృంభిస్తున్న ఈ కొత్త వైరస్‌ను కట్టడి చేయకుంటే మరోమారు ప్రమదం ముంచుకొచ్చే అవకాశం ఉందని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి.

## రాజ్యసభలో కరెన్సీ దుమారం

న్యూఢిల్లీ, ప్రజాభూమి

రాజ్యసభలో కరెన్సీ నోట్లు రాజకీయ కలకలం రేపాయి. గురువారం కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీ కుర్చీ వద్ద రూ.500 నోట్ల కట్టను గుర్తించారు. దీనిపై బీజేపీ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో కరెన్సీ నోట్ల ఆరోపణలపై విచారణ జరుగుతోందని రాజ్యసభ్య ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తెలిపారు. ఆ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ సీటు వద్ద కరెన్సీ నోట్ల కట్టను గుర్తించినట్లు ఛైర్మన్ జగ్ దీప్ ధన్‌ఖడ్ శుక్రవారం సభలో ప్రకటించారు. దీంతో రాజ్యసభలో తీవ్ర దుమారం రేగింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. రాజ్యసభలో నోట్ల ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాలని బీజేపీ డిమాండ్ చేసింది.

**ఛైర్మన్ ప్రకటనతో దుమారం**

గురువారం రాజ్యసభను వాయిదా వేసిన తర్వాత భద్రతా అధికారులు ఛాంబర్‌లో సాధారణ తనిఖీలు చేపట్టారని ధన్?ఖడ్? వెల్లడించారు. ఈ క్రమంలోనే 222వ నంబరు సీటు వద్ద ఓ నోట్ల కట్టను గుర్తించారని పేర్కొన్నారు. అది తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించిన సీటు అని పేర్కొన్నారు. ఈ విషయం తన దృష్టికి తీసుకురాగానే దర్యాప్తునకు ఆదేశించానని వెల్లడించారు. ఈ ప్రకటన సభలో దుమారానికి దారితీసింది.

**సభకు కేవలం రూ.500లతో మాత్రమే వెళ్లా : ఎంపీ అభిషేక్ సింఘ్వీ**

రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద గురువారం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో భారీగా నదును గుర్తించారు. ఈ అంశంపై ఇవాళ సభలో దుమారం రేగింది. అయితే ఆ ఘటన పట్ల తెలంగాణ నుంచి ఎంపీగా ఎన్నికైన సింఘ్వీ ఓ వీడియో ద్వారా ప్రకటన చేశారు. రాజ్యసభకు వెళ్తున్న సమయంలో.. ఒకే ఒక్క రూ.500 నోటు పట్టుకెళ్లుతానని సింఘ్వీ తెలిపారు. తన సీటు వద్ద నోట్ల కట్టలు ఉన్న విషయాన్ని మొదటిసారి విన్నట్లు చెప్పారు. గురువారం రోజున మధ్యాహ్నం 12.57 నిమిషాలకు సభలోకి వెళ్లానని, ఆ తర్వాత సరిగ్గా ఒంటి గంటకు సభ నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత క్యాంటీన్‌లో అయోధ్య రామిరెడ్డితో కలిసి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు కూర్చున్నట్లు చెప్పారు. సభలో 3 నిమిషాలు, క్యాంటిన్‌లో 30 నిమిషాలు మాత్రమే ఉన్నానని, దీనిపై కూడా రాజకీయం చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యసభలో 222 సీటు నెంబర్‌ను అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించారు. అయితే ఆ సీటు వద్ద నగదు లభించిన అంశంపై విచారణ చేపట్టనున్నట్లు చైర్మెన్ ధనకర్ తెలిపారు.

## గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

హైదరాబాద్, ప్రజాభూమి

గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును అభ్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం పేర్కొంది. కోర్టుల నిర్ణయంతో నియామకాల్లో జాప్యం జరుగుతుందని తెలిపింది. మెయిన్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి పచ్చజెండా ఊపింది.

## పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న కేసీఆర్

మొదటిపేజీ తరువాయి


జరగనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్

**- అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం**


**- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ : మాజీ సీఎం కేసీఆర్**

హైదరాబాద్, ప్రజాభూమి



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందు పర చడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్న తమై న దని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు



మొదటిపేజీ తరువాయి

పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో



సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.



## తెలంగాణ తల్లి విగ్రహం పెడుతుంటే మీకు ఏంటి ప్రాబ్లం?

హైదరాబాద్, ప్రజాభూమి



తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడుతుంటే మీకు ఏంటి ప్రాబ్లం అని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. తెలంగాణ తల్లిగా సోనియాగాంధీ విగ్రహం పెట్టట్లేదు కదా? అని ఎద్దేవా చేశారు. కేటీఆర్ వ్యంగ్యంగా మాట్లాడితే చేసేదేమీ లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. విజయోత్సవ సభలు ఎందుకు నిర్వహిస్తున్నారు అంటున్నాడు కేటీఆర్.. పదేళ్లు మూత పడ్డ కాలేజీలు తెరిచామని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకి మేము అంబేద్కర్ పేరు పెట్టామన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే అంబేద్కర్ పేరు మార్చారని గుర్తుచేశారు. కేసీఆర్ సీఎంవోలో ఒక్క దళిత ఐఏఎస్ అధికారి ఐనా ఉన్నారా..? అని లక్ష్మణ్ ప్రశ్నించారు. మీ హయంలో దళిత బంధు ఎంత మందికి ఇచ్చారు? అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. ఇందిరా గాంధీ ఇచ్చిన భూములు లాక్కుంది కేసీఆర్ అని కీలక వ్యాఖ్యలు చేశారు. సిద్ధిపేటలో భూములు లాక్కుని.. కలెక్టర్ కార్యాలయం కట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్, హరీష్ పర్యటన ఉందంటే హౌస్ అరెస్టు చేసే వాళ్ళు అని గుర్తు చేశారు. పోలీసు వ్యవస్థనీ చిన్నాభిన్నం చేసింది మీరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరే రెచ్చగొడతారు.. పోలీసులను తిడతారు.. మళ్ళీ రివర్స్ పోలీసులనే తిడతారని లక్ష్మణ్ మండిపడ్డారు. ప్రధాని మోడీ నేతృత్వంలో దేశం అగ్రగామిగా తీర్చిద్దబడుతోందని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. విదేశీ శక్తులు కుట్రపూరితంగా దేశాన్ని విచ్ఛిన్నం చేయడం, రాజకీయంగా అస్థిర పరిచే ప్రయత్నం చేస్తున్నాయని లక్ష్మణ్ ఫైర్ అయ్యారు. విదేశీ శక్తులు ఫేక్ వార్తలతో, నిరాధార ఆరోపణలతో భారతదేశాన్ని అస్థిర పరిచే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఓసీసీఆర్.పి అనే ఏజెన్సీ భారత దేశంపై కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. విదేశీ కుట్రలో కాంగ్రెస్ పావుగా మారి, అవే అంశాలను లేవెనెత్తడం, సభను జరక్కుండా చేస్తున్నారని మండిపడ్డారు. మూడేళ్లుగా కార్యక్రమాలను జరక్కుండా అడ్డుకుంటూ ప్రజా ధనాన్ని కాంగ్రెస్ వృధా చేస్తోందని ఆరోపించారు. ఓసీసీఆర్.పి వార్త రాయడం, వెంటనే కాంగ్రెస్ అందుకోవడం కామన్ అయిపోయిందన్నారు. భారత్ లో అగ్రశేణి పారిశ్రామిక వేత్తలను లక్ష్యం చేసుకుని.. పెట్టుబడి దారులను దెబ్బతీయడం.. నిరాధార ఆరోపణలతో ఉసిగొలుపుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశానికి వ్యతిరేఖంగా వార్తలు వచ్చిన ప్రతిసారి రాహుల్, కాంగ్రెస్ లు ఆందోళనలు చేయడం పరిపాటి అయిపోయిందని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియం

హైదరాబాద్, ప్రజాభూమి

ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సి పాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టు లో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్. పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సి పాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సి పాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహ దూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సి పాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూ రు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగా రం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమ వుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కే సర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సి పాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సి పాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి. విలీన ప్రక్రియతో రెండు, మూడునెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామ పంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచా యతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వడ్డీ రేట్లు యధాతథం..

న్యూఢిల్లీ, ప్రజాభూమి

దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తిని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. CRR - 4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శు క్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జిడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బీఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఆర్‌బిఐ జిడిపి వృద్ధి రేటు 6.6 శాతంగా అంచనా వేసింది. ఇది అంతకుముందు 7.2 శాతం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జీపీపీ వృద్ధి రేటు 6.6 శాతంగా, నాల్గవ త్రైమాసికంలో 6.8 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది.

ప్రజాభూమి

# ప్రశ్నిస్తే అరెస్టులా..?

- ఇది ప్రజా పాలనా..? ఎమర్జెన్సీ నా..?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులపై ఆగ్రహం
- రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్దం చేస్తుంటే పోలీస్‌లు లాకెళ్లటం తగదు...
- రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తుంది.

(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)



హామీలు నెరవేర్చాలని అడిగితే మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు,పాడి కౌశిక్ రెడ్డి,జగదీష్ రెడ్డి లను అరెస్ట్ చేయటం తగదని, రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తున్నదని,ప్రశ్నిస్తే అరెస్టులు చేయటం కాంగ్రెస్ నియంత పాలనకు నిదర్శనం అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి తెలిపారు.బెజ్జంకి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను నిలదిస్తూ రేవంత్ రెడ్డి స్వరూపాన్ని బట్టబయలు చేస్తూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న హరీశ్ రావు పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్ చేసారంటూ ఫిర్యాదు చేయటానికి వెళ్తే కౌశిక్ రెడ్డి పై ఉల్టా కేసు బనాయించడం దుర్మార్గం అని, అడిగితే అరెస్టులు చేస్తారా ? ప్రశ్నిస్తే కేసులు పెడతారా..? బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళు లేరని రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనను యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ సమాజమే బుద్ధి చెబుతుందని,కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని,ప్రజలు ప్రభుత్వం పై తిరుగుబాటు చేసే సమయం ఆసన్నమైంది అని తెలిపారు.ప్రజాస్వామ్య పద్దతిలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుంటే అడ్డుకోవడం నియంతృత్వ పాలనకు నిదర్శనం అని,రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తుందని, తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు అని,రాబోయే రోజుల్లో చీత్కారం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, మాజీ ఏఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య,రాష్ట్ర నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్త,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి,నాయకులు గుబిరే మల్లేశం,ముక్కిస రాజిరెడ్డి, నలువాల స్వామి,బొల్లం శ్రీధర్, పట్టణ అధ్యక్షులు వంగల నరేష్,ప్యాక్స్ డైరెక్టర్ దీటి బాలనర్సు, మాజీ ఏఎంసి డైరెక్టర్ లు దీటి రాజు,లింగాల తిరుపతి,రాగుల మహేష్,బిసి సెల్ అధ్యక్షులు కల్లూరి రమేష్,ఎస్సి సెల్ అధ్యక్షులు బెజ్జంకి కిష్టయ్య, యూత్ అధ్యక్షులు బిగుల్ల మోహన్, విద్యార్థి విభాగం నియోజకవర్గ ఉప అధ్యక్షులు బిగుల్ల దుర్గ సుదర్శన్,బోనగిరి నవీన్,బొమ్మరవేణి వెంకటేష్,మాంకాల తిరుపతి,కనగండ్ల సతీష్, లింగాల బాబు,పుట్ట సంపత్,లింగాల మధు,మొగిలి తిరుపతి,జంగపెల్లి పోచయ్య,సోమని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డా. బీ ఆర్ అంబేద్కర్‌కు ఘననివాళులు



(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)

బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారతరత్న,నవ భారత రాజ్యాంగ నిర్మాత డా. బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గొప్ప మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని,ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,నాయకులు అయిలేని శ్రీనివాస్ రెడ్డి,అక్కరవేణి పోచయ్య,రొడ్డ మల్లేశం,లింగాల శ్రీనివాస్,బండిపెల్లి రాజు,బైర సంతోష్,లింగాల లక్ష్మణ్,శానాగొండ శరత్,వడ్లూరి పర్శరాములు, బోనగం రమేశ్, కొంకటి రాములు,ముక్కెర కొమురయ్య,బోనగిరి ఎల్లయ్య,కర్రావుల సందీప్,సంగెం రాజేందర్,అయిలేని మహేందర్ రెడ్డి,ఇస్కిల్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గానికి సన్మానం

(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)



బెజ్జంకి మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాన కొండూర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మండలం లోని చిలాపూర్ గ్రామానికి చెందిన శానగొండ శరత్ కుమార్,బెజ్జంకి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కర్రావుల సందీప్ ఎన్నికైన సందర్భంగా వారికి ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య, నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి, బైర సంతోష్, లింగాల శ్రీనివాస్, లింగాల లక్ష్మణ్,బోనగం రమేష్ తదితరులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించిన తాజా మాజీ సర్పంచులు

ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:



రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వక పోవడంతో మేము సమస్యలు ఎదుర్కొంటున్నామని, సర్పంచులు జేఏసీ సంఘం అధ్యక్షుడు జోగు లక్ష్మీ రాజ్యం(సాగర్) అన్నారు.సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లిం చాలని శుక్రవారం తాజా మాజీ సర్పంచులందరూ ఎంపీడీవో కార్యాలయం



వరకు ర్యాలీగా వచ్చి ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించారు. జేఏసీ అధ్యక్షుడు మాట్లాడుతూ మా బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, దీనివలన అప్పులు అలాగే ఉండి వడ్డీలు కట్టలేక, మనోవేదనతో చాలా మంది సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశామని మా పోరాటాన్ని శాంతియుతంగా చేస్తున్నామని, మమ్మల్ని పోరుబాట పట్టించవద్దని, అయినా సర్పం చులకు బిల్లులు చెల్లించ కపోవడంతో మేమందరం మరొక పోరుబాటకు సిద్ధమవుతున్నమని తాజా మాజీ సర్పంచుల జేఏసీ అధ్యక్షుడు అన్నారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తాజా మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ సృష్టికర్త, రాజనీతిజ్ఞుడు, న్యాయ కోవిదుడు, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతికార్యక్రమానికి ఎంపీడీవో రాము, ఎమ్మార్వో అనుపమ, ఎస్సై నరేందర్ రెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అంటరానితనం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో దుతరాష్ట్ర దుర్యోధన పాలన సాగుతుంది!

- కాంగ్రెసు ఈ రాష్ట్రాన్ని కరుడుగట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డికి అప్పజెప్పి నిర్భందాపు కాండ కొనసాగిస్తుంది

(ప్రజాభూమి ప్రతినిధి చిన్నకోడూర్)




తెలంగాణ రాష్ట్రాన్ని నిర్బంధపు దోమలకాండతో దృతరాష్ట్ర దుర్యోధన పాలనగా రేవంత్ రెడ్డి మార్చాడని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం నాడు చిన్నకోడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పిఎసిఎసి చెర్మన్ ములకల కనకరాజు,వైస్ యంపిపి కీసరి పాపయ్యలతో కలసి కాముని శ్రీనివాస్ ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలన నసాగిస్తున్నా డని ముఖ్యమంత్రి అయిననాటి నుండి అక్రమ అరెస్టులు నిర్బంధపు కాండ కొనసాగిస్తున్నాడని ప్రజల శ్రేయస్సును గాలికి వదిలి కేవలం ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ పైన ఆ పార్టీ అధినాయకుల పైన ముఖ్యంగా హరీష్‌రావు పైన కక్ష సాధింపు చర్యలు చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడు తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డికి ఓట్లు వేసి మోసపోయామని కాంగ్రెస్ ముసుగులో ఉన్న తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని గ్రహించలేకపోయామని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని వారు అన్నారు.తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల గొంతుక హరీష్ రావు గారిని రెండు రోజుల నుండి అక్రమంగా నిర్బంధిస్తున్నారని నిన్న అక్రమా అరెస్ట్ నేడు హౌస్ అరెస్ట్ చేస్తూ గొంత్తు నొక్కలని చూస్తున్నాడని ఇది సరైనది కాదని రేవంత్ రెడ్డి పంత మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గురుకుల విద్యార్థుల పైన దృష్టి పెట్టి పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు.

## డా. బీ ఆర్ అంబేద్కర్‌కు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు




(ప్రజాభూమి బెజ్జంకి)

బెజ్జంకి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో డా. బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్ మాట్లాడుతూ అంటరానితనం,కుల నిర్మూలనకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని,రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా,సంఘ సంస్కర్తగా,మహామేధావిగా అంబేద్కర్ చరిత్రలో నిలిపోయారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా అందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కనగండ్ల తిరుపతి,మాజీ ఏఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దీటి బాలనర్సు, నాయకులు గుబిరే మల్లేశం,ముక్కిస రాజిరెడ్డి, నలువాల స్వామి,బొల్లం శ్రీధర్, వంగల నరేష్,దీటి రాజు, లింగాల తిరుపతి,కల్లూరి రమేష్,బెజ్జంకి కిష్టయ్య,బిగుల్ల మోహన్,బిగుల్ల దుర్గసుదర్శన్,మామిండ్ల తిరుపతి,ఒగ్గు దేవరాజు,బోనగిరి నవీన్, పుట్ట సంపత్, లింగాల మధు, జంగపెల్లి పోచయ్య,మోగిలి తిరుపతి, బోనగిరి శంకర్,ఎండి బాబూమియా తదితరులు పాల్గొన్నారు

## డా. బీ ఆర్ అంబేద్కర్ అందరివాడు



(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)

బెజ్జంకి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు కొత్త రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.డా. బీ ఆర్ అంబేద్కర్ న్యాయవాదిగా,ఆర్థిక వేత్తగా,రాజకీయ వేత్తగా సామాజిక వేత్తగా,న్యాయవాదిగా,సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు అని, అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ,దళితులు,మహిళలు,కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు,దేశంలో అన్ని మతాలు,తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా,వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, రాజ్యాంగాన్ని రూపొందించారని, ఆయన ఈ దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకొని భారత ప్రజలు సామాజిక న్యాయం వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు యువకులు, కుల సంఘాల నాయకులు,మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ మరియు విద్య ,మరియు వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన ప్రభుత్వ విప్...

- విద్యార్థుల్లో ప్రతిభతకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం.



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదపడుతాయని ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్పైర్ మరియు విద్యా వైజ్ఞానిక ప్రదర్శను ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో 68 ఇన్స్పైర్ ప్రాజెక్టులు మరియు 400కు పైగా నమూనా ప్రదర్శనలు ప్రదర్శించారు. జిల్లావ్యాప్తంగా 13 మండలాల నుండి దాదాపు 800 లకు పైగా విద్యార్థిని విద్యార్థులు, 250 మందికి పైగా టీచర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యంత తెలివైన అద్భుతమైన ప్రాజెక్టులను తీసుకురావడం అభినందనీయం అన్నారు. గతంలో కూడా ఇలాంటి ప్రదర్శనల నుండే రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు తమ ప్రదర్శనలను కూడా రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. జిల్లా విద్యాశాఖ కోరిక మేరకు సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 400కు పైగా నమూనా ప్రాజెక్టులు తీసుకురావడం, ఇన్స్పైర్లో 68 ప్రాజెక్టులు తీసుకురావడంలో విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు. జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమిష్టి కృషితో మొదటి రోజు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మధ్యాహ్న భోజనంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించామని, శనివారం నాడు ప్రదర్శన కొనసాగుతుందని, ఆసక్తి గల విద్యార్థులు ఈ ప్రదర్శనను మధ్యాహ్నం లోపు వీక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మునిసిపాలిటీ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ దైత కుమార్, ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ లు మరియు ప్రజా ప్రతినిధులు అన్నారం శ్రీనివాస్, పులి రాంబాబు, సాగరం వెంకటస్వామి, పుల్కం రాజు, కొక్కుల రాజు, అన్ని మండలాల విద్యాధికారులు, అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

నేడు ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68 వర్ధంతి సందర్భంగా తిమ్మాపూర్ మండల అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో అంబేద్కర్ సంఘాల నాయకులు మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని,బహుజనులు అందరూ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అణగారిన వర్గాల కు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల సీనియర్ నాయకులు బోయిని కొమురయ్య, మాతంగి లక్ష్మణ్, కనకం రాములు,మీసాల అంజయ్య, శంకర్, సుగుర్తి జగన్,వంతడుపుల సంపత్,కన్నం నర్సయ్య,ఎల్క ఆంజనేయులు,అంబాల సతీష్, మురళి,ఖమ్మం కృష్ణ, బొయిని తిరుపతి,అలువాల శంకర్,కన్నం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దేశానికి దిశ దార్శనికుడు

- సంపతి సందీప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ దళిత పరిరక్షణ సమితి



(ప్రజాభూమి ప్రతినిధి సిద్ధిపేట)

ప్రపంచంలోనే అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని ఖించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని సిద్ధిపేట జిల్లా కేంద్రంలో సంపతి సందీప్ తెలంగాణ దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అందరివాడని,ప్రపంచంలోనే అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని లిఖించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని,స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నక్క విజయ్ కుమార్ టీడీవీఫ్ రాష్ట్ర అధ్యక్షులు గంట బాలరాజు,టిడిపి ఎస్ తొగుట ఇంచార్జ్ లింగాల బాబు, టిడిపి ఎస్ రాష్ట్ర నాయకులు బెజ్జంకి బాబు,కోహెడ మండల నాయకులు జేరిపోతు వికాస్ తదితరులు పాల్గొన్నారు

## అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాది జైలు శిక్షతో పాటు జరిమానా



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.2000 జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతి శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలలోకి వెళితే..బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన మహేందర్ కు గంగాధర మండలం పిట్టలపల్లి గ్రామనికి చెందిన మమతతో 2011 సంవత్సరంలో వివాహం జరిగింది. కొన్నేళ్ల తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేదింపులకు గురిచేసేవాడు. వేధింపులు భరించలేక 2017 సంవత్సరంలో బోయినిపల్లి పోలీస్ స్టేషన్ లో మహేందర్ పై ఫిర్యాదు చేయగా, పోలీసులు మహేందర్ పై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ వాదించగా సి.ఎం.ఎస్ ఎస్.ఐ. రవీందర్ నాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, రాజేంద్ర ప్రసాద్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టాగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో మహేందర్ కి శిక్ష విధించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ తెలిపారు.

## విగ్రహాల ముసుగులు తొలగించాలని రాస్తారోకో చేసిన జేఏసీ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని... మహనీయులైనటువంటి బిఆర్ అంబేద్కర్, బాపు జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుకు తొలగించాలని తిమ్మాపూర్ బస్టాండ్ వద్ద విగ్రహాల సాక్షిగా శుక్రవారం రోజు రాస్తారోకో చేయడం జరిగింది. ఇది ఆరంభం మాత్రమే భవిష్యత్తులో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, జేఏసీ ఆధ్వర్యంలో అందర్నీ భాగస్వామ్యం చేస్తూ ఉద్యమిస్తామని కుల సంఘాల జేఏసీ నాయులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆర్ టీ సి ఎమ్ డి సజ్జనార్ డౌన్ డౌన్ అంటూ నాయకులు నినాదాలు చేశారు కార్యక్రమంలో జేఏసీ నాయకులు, సభ్యులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- కోర్టులలో ఆధారాలు సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా కృషి
- పెండింగ్ కేసుల స్థితిగతుల పై వారం రోజులలో నివేదిక అందించాలి
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నియంత్రణపై జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ నియంత్రణ పై ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం లో పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ , ఎస్టీలకు అమలు చేస్తున్న పథకాలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రస్తుత స్థితి గతుల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ....... షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ ట్రైబ్ శాఖల పరిధిలోని హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం,అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్, స్టడీ సర్కిల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వంటి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు.ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో నవంబర్ 30 నాటికి పెండింగ్ ఉన్న మొత్తం 30 ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదయ్యాయని, వీటిపై కేసుల వారిగా వారం రోజులలో నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.2016 నుంచి ఇప్పటివరకు సిరిసిల్ల జిల్లాలో మొత్తం 8 మర్డర్లు,4 రేప్ కేసులు,486 అట్రాసిటీ మొత్తం 498 ఎస్సీ ,ఎస్టీ కేసుల ఫిర్యాదులు రాగా 5 కోట్ల 64 లక్షల 11 వేల 250 రూపాయల పరిహారం మంజూరు చేశామని,మరో కోటి రూపాయల 76 లక్షల 37 వేల 500 పరిహారం ఇచ్చేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎస్సీ,ఎస్టీ కేసులకు సంబంధించి కోర్టులలో సంబంధిత నేరస్తులకు శిక్ష పడే విధంగా ఆధారాలను సమర్పించాలని ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగే విధంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని కలెక్టర్ కోరారు.ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల పై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ లలో తప్పనిసరిగా చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని అన్నారు.అనంతరం జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్న కలెక్టర్, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ,వారు అందించిన సూచనలు పాటించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు వెంకట ఉపేందర్ రెడ్డి,రాజేశ్వర్, సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, ఈడి ఎస్సి కార్పొరేషన్ స్వప్న, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొమ్ము బాలయ్య, అజ్మీర తిరుపతి, మెట్ట దేవానంద్, కొత్తపల్లి సుధాకర్, పాసుల బాలరాజ్, ఎన్జీవో సభ్యులు ఆలువల ఈశ్వర్, డప్పుల అశోక్, సిరిగిరి రామచందర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కలను సాకారం చేస్తాం

- అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు
- ధర్మబావి నిర్మాణానికి హామీ
- జగ్గయ్యపల్లి గ్రామ సందర్శనలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

ఇళ్లు లేని నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా మానకొండూర్ మండలం జగ్గయ్యపల్లి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి వారి చింతను తీరుస్తామన్నారు. తాగునీటి అవసరాలు తీర్చేందుకు సామూహిక మంచినీటి బావి (ధర్మ



బావి) నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అలాగే గ్రామానికి కావల్సిన సౌకర్యాలు సమకూరుస్తానని, సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించారు. స్మశాన వాటిక (వైకుంఠ ధామం)కు సరైన దారి లేకపోవడం అంతిమ సంస్కారాల సమయంలో ఇబ్బందులకు గురి కావల్సి వస్తున్నదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టి తీసుకు రాగా, ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. అంతే కాకుండా వీవో,కులసంఘాల భవనాలు, సీసీ రోడ్ల పనులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఎం.మల్లయ్య, ఆర్.తిరుమల్ రెడ్డి, కనుకం అశోక్,కోంద్ర సురేష్, దేవేంద్ర, మడుపు ప్రవీణ్ కుమార్, రామిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా కాళిదాస్ కొలాంబ్‌కర్

ముంబై, ప్రజాభూమి

బీజేపీ సీనియర్ నాయకుడు కాళిదాస్ కొలాంబ్‌కర్ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కొలాంబ్‌కర్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. మహారాష్ట్ర రాజ్ భవన్‌లో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో కాళిదాస్ కొలాంబ్‌కర్ ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో కొలాంబ్‌కర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీకి శాశ్వత స్పీకర్‌ను, డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. కాగా మహా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అజిత్‌పవార్ ఎన్సీపీ, ఏక్‌నాథ్ షిండే శివసేనలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణస్వీకారాలు చేశారు. త్వరలో నూతన అసెంబ్లీ కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్‌ను నియమించి ప్రమాణస్వీకారం చేయించారు.



త్యాగమే తప్ప స్వార్థం తెలియని మహోన్నతుడు

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

(ప్రజాభూమికరీంనగర్



ఎలుక ఆంజనేయులు జిల్లా ఎస్సీ.ఎస్టీ అట్రా సిటీ విజిలెన్స్అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వవర్ధంతి పురస్కరించుకొని కరీం నగర్ కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్ర హాని కి శుక్రవారం రోజున పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూప్రపంచ మేధావి మహ నీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌గారి వర్ధం తి డిసెంబర్ 6 ఈరోజు అత్యంత విషాదకర మైన రోజు, ఈ రోజున అణగారిన వర్గాలకు, అభాగ్యులకు అండగా ఉన్న అఖండ జ్యోతి ఆరిపోయినది. తను లేకున్నా ఎల్లవేళలా అణ గారిన వర్గాలకు అండగా ఉండేందుకు అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించిన ఆ మహా మని షి మహాపరినిర్వాణ రోజు సందర్భంగా దేశ వ్యాప్తంగా ఘనమైన అశ్రునివాళులు అర్పిం చడం జరుగుతుందని తెలిపారు... కార్య క్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కాడే శంకర్ నాయకులు దామెర సత్యం బోలుమల్ల సదానందం, కోడి పరమేశ్, తాళ్ల దిలీప్, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు

## క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటా

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లా సంతో పాటు శారీరక దృఢత్వాన్ని తోడ్పాటు అందిస్తున్నాయని పేర్కొన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో క్రీడాకారుల కోసం త్వరలోనే ఇండోర్ స్టేడియంతో పాటు మరో క్రీడ మైదానాన్ని అందుబాటులోకి తీసుకువ చ్చేం దుకు కృషి చేస్తానని తెలిపారు. మన ప్రాంతంలో కబడ్డీ అంటే మొదటగా నూకలమర్రి సనుగుల గ్రామాలు వాలీబాల్ అంటే రుద్రంగి గుర్తొస్తుందని తెలిపారు. త్వరలోనే మన ప్రాంతంలో కబడ్డీ వాలీబాల్ రాష్ట్ర స్థాయి





పోటీల ను నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని అన్ని వర్గాలను కలుపు కుంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ద్వారా మెరుగైన పాట ల పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. యువకుల కోసం అనేక గ్రామాల్లో ఓపెన్ జిమ్లను ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అబ్సర్వర్ మల్లేష్ గౌడ్ ఒలంపిక్ అసోస యేష న్ అబ్సర్వర్ చిట్నేని సంపత్ రావు , ఎన్నికల అధికారి ఎన్‌లక్ష్మినారా యణ కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సింగారపు తిరుపతి , ఉపాధ్య క్షులు బొడ్డు రాములు , ఆర్గనైసింగ్ సెక్రెటరీ ముస్కు మల్లారెడ్డి , జాయింట్ సెక్రె టరీ ముస్తఫా , సీనియర్ కబడ్డీకోచ్‌లు మల్లయ్య , లక్ష్మినారాయణ , బొడ్డు నారాయణలు వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు .

# పోలీస్‌స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

- విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలి.
- గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చెయాలి.
- వార్షిక తనిఖీల్లో భాగంగా ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తూ విలేజ్ పోలీస్ అధికారులు విధిగా గ్రామాల్లో పర్యటించలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.శుక్రవారం రోజు వార్షిక తనిఖీ లో భాగంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు,5%ం% అమలు తీరు రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని



విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు.పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేసి,పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి పలు సూచనలు చేసి పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించే విధంగా విధులు నిర్వర్తించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థులపై నిఘా ఉంచాలని,నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు గంజాయి వలన కలుగు అనర్థాలు,మహిళ చట్టాలు, సైబర్ నేరాలు, మొదలగు వాటిపై అవగాహన కల్పించాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు,వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ఉపయోగం, నేర నియాత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.అనంతరం జిల్లా ఎస్పీ స్టేషన్ పరిధిలోని వృద్ధులకు,మహిళలకు దుప్పట్లు మరియు యువతకు స్పోర్ట్స్ టీషర్ట్స్ అందించారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ మొగిలి,ఎస్.ఐ గణేష్, సిబ్బంది ఉన్నారు.

# మదర్ థెరిస్సా సేవరత్న అవార్డు అందుకున్న గాలిపెల్లి కుమార్

- నిస్వార్థ సేవ కార్యక్రమాలు చేస్తున్న వారిని గుర్తించి సన్మానించిన ఫౌండర్స్




ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్



అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని రెడ్డి నగర్ లో ఉండే బ్లేస్డ్ బ్రెయిన్ అనాధాశ్రమంలో మదర్ థెరిస్సా ఫౌండేషన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవా మూర్తులను గుర్తించి వారిని సన్మానించడం జరిగింది. కరీంనగర్ కు చెందిన గాలిపెల్లి కుమార్" చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి గాలిపెల్లి కుమార్ కు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా ప్రముఖులు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి, కాస్ అధ్యక్షులు,మదర్ థెరిస్సా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి,చిత్తా రాజశేఖర్ రెడ్డి ల చేతుల మీదుగా మదర్ థెరిస్సా సేవా రత్న" అవార్డు,శాలువ,మెడల్ తో సన్మానినిచ్చారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మాకు వచ్చిన ఈ అవార్డు ను నా సభ్యులకు, సహకరిస్తున్న దాతలకు అంకితం ఇస్తున్నానని తెలిపారు.

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి

- నివాళులు అర్పించిన కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. జిల్లా సమీ కృత కార్యాలయాల సముదాయంలో అంబేద్కర్ చిత్ర పటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడారు.భారత స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన భారత మొట్ట మొదటి కేంద్ర లా అండ్ జస్టిస్ శాఖ మంత్రిగా సేవలు చేశారని గుర్తు చేశారు.ఈ కార్య క్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, డీఎస్ సీడీఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా యువజన మరియు క్రీడలశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల



రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రజాపాలన ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా లో సీఎం కప్ పోటీల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మొదటి రోజు ఆదివారం 2కే రన్ పోటీలు, రెండవ రోజు (2) నుండి ఐదవ (5),వ రోజు వరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాటశాల విద్యార్థినీ విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు డిగ్రీ లేదా పీజీ కళాశాల విద్యార్థులకు క్రీడా కార్యక్రమాలు, నిర్వహించగా, ప్రస్తుత 6వ రోజు న సిరిసిల్ల లోని సాయినగర్ ఇందిరాపార్కులో యోగ క్రీడా కార్యక్రమాలు నిర్వహిచడం జరిగినది. ఇందులో 30 మంది యువత మరియు వృద్ధులు కూడా పాల్గొన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే యోగ అనేది జీవితములో ఎంతో ముఖ్యమైన సాధన అని దీనిని నేర్చుకో



వడానికి ప్రతి ఒక విద్యార్థి మరియు యువత అడ మగ అనే తేడా లేకుండా ప్రతిఒక మనిషి ఆరోగ్యముగా జీవించాలంటే యోగ సాధన చేయాలనీ రాజన్న సిరిసిల్ల జిల్లా డి.వై.ఎస్.ఒ. ఎ.రాందాస్ తెలిపారు. దీనితో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో యువతతో ఉదయకల కాలినడక ( మార్నింగ్ వాకింగ్ ) కార్యక్రమమును ప్రారంభించడం జరిగింది. ఇందులో దాదాపు 30-40 మంది యువత పాల్గొన్నారు, అంతేకాకుండా ప్రతి రోజు చేసే ఉదయకాళ పాదచారులు (మార్నింగ్ వాకర్స్) కూడా పాల్గొన్నారు. దీనితో పాటు మహిళా కబడ్డీ ప్లేయర్ లను కలిసి వారిని సీఎం కప్‌లో జిల్లానుండి పాల్గొనవలసినదిగా, మరియు ఫుట్ బాల్ ప్లేయర్స్ బాలుర టీమ్ ను కూడా కలిసి సీఎం కప్‌లో జిల్లానుండి పాల్గొనవలసినదిగా జిల యువజన మరియు క్రీడల శాఖా అధికారి ఎ. రాందాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో ఉప్పల శ్రీనివాస్ యోగ వ్యాయమ ఉపాధ్యాయులు,యోగ సంభందిత క్రీడా కారులు మరియు ఇతర యువత పాల్గొన్నారు.

# యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్

ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల



రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూసమాజంలో ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదిస్తుంది అని,నిచ్చెనమెట్ల కుల వ్యవస్థలో సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని, అందుకే ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించిది అని ఆయన జయంతిని 'ప్రపంచ విజ్ఞాన దినోత్సవం'గా ప్రకటించడం మనందరికీ గర్వించ దగ్గ గొప్ప విషయం అని ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య,ఆకునూరి బాలరాజ్, గ్రంథపాలకులు మాధవి, సిబ్బంది సాయిబాబా, మహేష్ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు డా.బీఆర్ అంబేద్కర్

- రాసురి మల్లికార్జున్
- 68 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి



బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, అగ్రవర్ణాల నియంతృత్వ ధోరణితో అణచివేతకు గురైన దళితులు, వెనకబడిన కులాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసురి మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 68 వ వర్దంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించి, అవమానాలను ఎదుర్కొని , కృషి, పట్టుదలతో అత్యున్నత చదువు చదివి ప్రపంచ మేధావిగా ఖ్యాతి గడించిన బీఆర్ అంబేద్కర్ తన జాతి కోసం, అగ్ర వర్ణాల చేతిలో అణచి వేతకు గురై, కుల వ్యవస్థతో హింసకు గురైన బడుగు, బలహీన వర్గాలు జీవితాల్లో మార్పుకై అలుపెరుగని పోరాటం చేసి, రాజ్యాంగ రచన చేసి, రిజర్వేషన్ కల్పించి వారికి ఆరాధ్యదైవంగా నిలిచారు అని రాసురి మల్లికార్జున్ అన్నారు. 1956 అక్టోబరు 29 న నాగపూర్ లో తలపెట్టిన బౌద్ధ ధర్మ దీక్షా సదస్సులో అంబేద్కర్, ఐదు లక్షల మందితో బౌద్ధ ధర్మమును స్వీకరించదానికి ముందుగా త్రిశారణం, పంచాశీల స్వీకరించి ఇరువయి రెండు ప్రతిజ్ఞలతో బౌద్ధ ధమ్మముని ఉపదేశించారని, బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచారని అన్నారు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేనని నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరి పోసిందని ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు అంబేద్కర్ అనేక గ్రంథాలు వ్రాశాడని ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ,ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా,ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్,ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ ప్రధానమైనవని అన్నారు. 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో వీరు మొదటి స్థానంలో ఎంపికైయ్యాడని డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 1956 డిసెంబరు 6 న అనారోగ్యంతో మృతి చెందాడని యావత్ జాతి దిగ్భ్రాంతి చెందిందని గుర్తు చేశారు. 68 వ వర్దంతి సందర్భంగా ఆర్టీఐ చైర్మన్ రాసూరి మల్లికార్జున్ వారి నివాసంలో అంబెద్కర్ ఘన నివాళులు అర్పించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..

- ముదిమాణిక్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..

ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు, ముదిమణిక్యం మాజీఉపసర్పంచ్ బోయిని శ్రీనివాస్ లావణ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని రమేష్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల మాజీఅధ్యక్షుడు దొబ్బల బిక్షపతిలు తెలిపారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహామేదావి ప్రపంచ జ్ఞాని న్యాయ కోవిదుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివారన్నారు. ప్రతి ఒక్కరూ మహానుభావుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడలలో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోయిని కృష్ణ, కట్ల సుధాకర్, కోరేపు సదానందం,బోయిని లక్ష్మణ్,జేరిపోతుల కుమార్, బోయిని బాలయ్య,కట్ల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

- అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి
- నరేందర్ రెడ్డికి మద్దతుగా ఆయన సోదరుడు రవీందర్ రెడ్డి విస్తృత ప్రచారంలి

ప్రజాభూమి ప్రతినిధి, జగిత్యాల



వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సోదరుడు వూట్కూరి




రవీందర్ రెడ్డి అందజేశారు.. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు స్టడీ సెంటర్, గ్రందలాయాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు.. రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావంతుడైన నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపాలని కోరారు... ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతు.. వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు వెల్లడించారు..చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన లక్ష్యంతో ఆయన ముందుకు వెళ్తున్నారని.ఇప్పటికే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకుఉచిత మధ్యాహ్నం భోజనం సదుపాయం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు వెల్లడించారు...వీఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.. నిరుద్యోగ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు..

### తెలంగాణ భవన్‌లో ఘనంగా

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల తెలంగాణ భవన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ... అంబేద్కర్ వారసత్వాన్ని, లెగసీని సమాజానికి తెలవద్దని దురుద్దేశంతోనే అంబేద్కర్ వ్యతిరేక ఆలోచన విధానంతోనే ఆయన వర్ధంతిని కాంగ్రెస్ నిర్వహించడం లేదన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల వేయాలన్న సోయి కూడా లేదని, దళితులందరికి సమాజంలోని ప్రజలందరికి స్ఫూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో ఈ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ సాకారానికి కారణమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కి కనీసం నివాళులు అర్పించ లేని రేవంత్ నీవు ముఖ్యమంత్రిగా ఉండడం తెలంగాణ ప్రజల దురదృష్టకరమన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని, దేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని, దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గం చూపిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, ఎండి సత్తార్, అగ్గి రాములు, కుంబాల మల్లారెడ్డి, చంద్రయ్య గౌడ్, జక్కుల నాగరాజ్, మహేందర్ నాయకులు మురళీ, కళ్యాణ్, శివరామకృష్ణ, అబూబకర్, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ

- బోనగం రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

(ప్రజాభూమి బెజ్జంకి)



ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సౌభాగ్యం అని, దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొనగం రమేష్ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ లేదు రాదు అని అందరూ అంటుంటే గాయపడ్డ కాంగ్రెస్ కార్యకర్త గుండెకి నేను ఉన్నాను అని వచ్చిన నాయకుడు మన రేవంత్ రెడ్డి, డా. కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మార్పు కోసం అనే నినాదంతో పూర్తిగా ప్రజల్లోకి వెళ్లిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి, మానకొండూరులో కవంపల్లి సత్యనారాయణ ని గెలిపించిందనీ, ప్రతి ఒక్క కార్యకర్త పగలనకా రాత్రనక గెలుపు బాధ్యత పూర్తిగా తన భుజాలపై వేసుకొని కష్టపడ్డ వారందరికీ మానకొండూరు నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ అభిమానులకు మొదటి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

## మహబూబ్‌నగర్‌లో

# చెలరేగిన పిచ్చికుక్కలు

- 26 మంది చిన్నారులపై దాడి!



మహబూబ్‌నగర్, (ప్రజాభూమి

మళ్లీ పిచ్చికుక్కల దాడులు మొదలయ్యాయ్. నిన్నమొన్నటి వరకు కంటిపై కునుకులేకుండా చేసిన కుక్కలు మళ్లీ దాడులకు తెగబడుతున్నాయ్. తాజాగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చిన్నారులపై కుక్కలు దాడి చేశాయి. తాజాగా మహబూబ్‌నగర్‌లో ఓ కుక్క ఏకంగా 24 మంది పిల్లలపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచింది. వివరాల్లోకెళ్తే..రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో పిచ్చికుక్కల దాడిలో దాదాపు 26 మంది చిన్నారులు గాయపడ్డారు. మహబూబ్‌నగర్ పట్టణంలో గురువారం రాత్రి 7 నుంచి 8.30 గంటల ప్రాంతంలో గోల్ మజీద్, పాత పాలమూరు ఏరియాలో ఓ పిచ్చికుక్క స్థానికులను భయకంపితులను చేసింది. చిన్నారుల వెంట పడి కరుస్తూ పలువురిని గాయపరిచింది. పిచ్చికుక్క దాడిలో దాదాపు 24 మంది చిన్నారులు గంటల వ్యవధిలోనే గాయపడ్డారు. చిన్నారులందరికీ జనరల్ ఆస్పత్రిలో టీటీ ఏఆర్‌వీ టీకాలు ఇచ్చారు. వీరిలో ఐదుగురు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వారిని జనరల్ ఆస్పత్రిలో చేర్పించుకుని డాక్టర్ల పరిశీలనలో ఉంచినట్లు ఆర్ఎంవో డాక్టర్ జరీనా తెలిపారు. పిచ్చికుక్క దాడిలో గాయపడిన చిన్నారులను గురువారం రాత్రి జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పరామర్శించారు. పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలోని కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని, వాటికి ఇంజెక్షన్లు వేయించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. మరో ఘటనలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులపై వీధికుక్క ఒకటి దాడి చేసింది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపురంలో ఈ ఘటన జరిగింది. కొల్లాపురంలో నివాసం ఉంటున్న మహేశ్ కూతురు స్మైలీ, కారం సుమన్ కుమారుడు అచ్చితానంద గురువారం సాయంత్రం ఇంటి ముందు ఉన్న స్థలంలో ఆడుకుంటున్నారు. ఇంతలో ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదుగానీ ఓ పిచ్చికుక్క వీరిద్దరిపై దాడికి పాల్పడింది. కుటుంబసభ్యులు గమనించి చిన్నారులను కుక్క బారి నుంచి కాపాడారు. వెంటనే గాయపడిన చిన్నారులను మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# వాహనాల క్రమబద్దీకరణకు స్క్రాప్ పాలసీ

- 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త పాలసీ
- వాయు కాలుష్యం వెదజల్లే వాహనాలపై దృష్టి
- డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం
- డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతల నడిపేలా చర్యలు
- ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే సిటీలో పర్మిషన్

హైదరాబాద్, (ప్రజాభూమి



ఇప్పటికే మహాలక్ష్మీ ఉచిత బస్సు పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటోలకు ఇది మరో షాకింగ్ న్యూస్..! ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వ అలర్ట్ అయింది. వాయు కాలుష్యం ఎక్కువగా వెదజల్లే వాహనాల క్రమబద్దీకరణకు కొత్త పాలసీని అమలు చేయాలని నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త స్క్రాప్ పాలసీని తీసుకొచ్చింది. అంతేకాకుండా డీజిల్ వాహనాలను నగర శివారు ప్రాంతాలకే పరిమితం చేయాలని భావిస్తోంది. కాలుష్యం ఎక్కువగా పెరిగిపోతుడడంతో హైదరాబాద్ మహానగరంలో డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా హైదరాబాద్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల్లో 90% బస్సులు డీజిల్ వాహనాలే. అందుకని డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలించాలని నిర్ణయించింది. ఇక, మూడు వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి హైదరాబాద్ లో తిప్పనున్నారు. ఇక, బస్సుల తర్వాత అత్యధికంగా రోడ్ల మీద నడిచే వాహనాల్లో ఆటోలు కూడా ప్రధానం. అందుకనే డీజిల్‌తో నడిచే ఆటోలను కూడా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించాలని రింగ్ రోడ్డు లోపల తిరిగేందకు ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం జరిగిన రవాణా శాఖ ఉత్సవాల్లో ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకొందామని సీఎం పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలంటే ఎట్టి పరిస్థితుల్లో డీజిల్ వాహనాలు తిరగకూడదని చెప్పారు. డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితం చేయాలని సూచించారు. అలాగే డీజిల్ ఆటోలను సైతం నగర శివారులకు తరలించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఎలక్ట్రిక్ బస్సులు వాడాలనుకోవడం సరే, కానీ ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు స్కీం తో ఆదాయ కోల్పోయిన ఆటోలకు ఇప్పుడు డీజిల్ ఆటోలకు సిటీలో తిరగనివ్వమని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది కచ్చితంగా షాకింగ్ న్యూస్ అంటున్నారు. అయితే దీనిపై ఇప్పుడు ఆటో యూనియన్ ఎలా స్పందిస్తాయో చూడాలి. హైదరాబాద్ మహానగరంలో దాదాపుగా ఆటోలన్ని ఎల్పీజీ తో నడుస్తూ ఉన్నాయి. అయితే హైదరాబాద్‌లో నడుస్తున్న డీజిల్ ఆటోల సంఖ్య ఎంత అనేది తేలితే ఈ నిర్ణయం వల్ల ఆటో యూనియన్ నుంచి వ్యతిరేకత ఎంత మేర వస్తుందనేది అంచనా వేయొచ్చు..! కాలుష్యాన్ని తగ్గించాలనుకోవడం మంచి ఆలోచన. డీజిల్ వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరగవద్దనుకునే ఆలోచన మంచిదే..! కానీ దానివల్ల ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు మాత్రం నగరంలో డీజిల్ ఆటోలు తిరగకూడదని నిర్ణయం వల్ల ఇబ్బంది పడటం తప్పని పరిస్థితిలో కనిపిస్తుంది..

### కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి

## ఓర్వలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు

- సీఎం ని,కేకే మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు
- ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్



ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పార్టీ నాయకులతో కలసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలకు లేదన్నారు. వ్యక్తిగత దూషనలకు వెల్లితే తగిన గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యను హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు పత్రిక సమావేశాలు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ప్రజల కోసం పదవిలేకున్న నిరంతరం శ్రమిస్తున్న కేకే మహేందర్ రెడ్డిని పనిగట్టుకోని గులాబీ నేతలు విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మతిభ్రమించి వ్యక్తిగత దూషనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత దూషనలకు వెల్లితే తగిన గుణపాఠం చెప్పకతప్పదని తోట ఆగయ్య ని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం జరిగితే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ చర్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాయకులు ఎల్లగౌడ్, ఉచ్చిడి బాల్ రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, భాను, మహేందర్ రెడ్డి, కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులకు ఘనంగా సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి , గన్నేరువరం



ఇటీవల జిల్లా మండల స్థాయి ఎన్నికల్లో విజయం సాధించిన గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశరాజు అని ల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాపోల్ నవీన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి దేశరాజు నవీన్‌లను శుక్రవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువా లతో ఘనంగా సన్మానించి , అభినందనలు తెలిపారు .ఈ సందర్భంగా ప్రజలకు, యువత కు అందు బాటు లో ఉండి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి బొడ్డు సునీల్, నాయకులు ముసుకు కరుణా కర్ రెడ్డి, విజయేందర్, నక్క తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల నుస్తులాపూర్ జడ్ పి ఎస్ హై స్కూల్ లోని స్థలాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం సందర్శించారు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు అనంతరం స్థానిక తహసీల్దార్ విజయకుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎలాంటి అనుమతులు లేకుండా ఒక సర్పంచ్ కు పట్టాలు ఇచ్చే అధికారం లేదు అని స్థానిక మండల తహసీల్దార్ కూడా చెప్పడం జరిగిందని తెలిపారు గత ప్రభుత్వ నాయకులు అధికారం ఉన్నదని అధికార దుర్వినియోగం చేసి కబ్జాకు గురిచేసి దొంగ పత్రాలు సృష్టించారని అన్నారు ప్రభుత్వ పాఠశాలకు సంబంధించినటువంటి భూమిని సర్వే చేసి దాని ప్రకారంగా ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుంది ఈ సంవత్సర కాలంలో మండలంలో కానీ మానకొండూర్ నియోజకవర్గం లో నైనా ఇంచు భూమి కబ్జా కానివ్వలేదు అని తెలిపారు కబ్జా చేసుకున్న నాయకుల నుండి తీసే ప్రయత్నం చేస్తాం అని పేర్కొన్నారు ఎవరైనా కబ్జాదారులు అక్రమంగా పత్రాలు సృష్టించినవారు ఉంటే జైలుకు వెళ్లడం ఖాయం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మోరేపల్లి రమణా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గొగునూరి నరసింహ రెడ్డి,బండారి రమేష్ చిరంజీవి,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు



# శుక్రవారం సభలో మహిళల నుండి దరఖాస్తుల స్వీకరణ

## - అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్

మహిళా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శుక్రవారం సభలో స్వీకరిస్తామని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ మండలంలోని గోపాల్ పూర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ సమస్యలు ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని అన్నారు. సభానంతరం దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తామని తెలిపారు. గర్భిణీ, బాలింతలు సహా ప్రతి మహిళ శుక్రవారం సభకు తప్పక హాజరు కావాలని సూచించారు. సభలో పలు విషయాలు చర్చించుకోవడం ద్వారా మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని తెలిపారు. ఆరోగ్య, అంగన్వాడి సిబ్బంది శుక్రవారం సభకు హాజరవుతారని, వారి సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్షలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లల సృజనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కర్ర సబిత, డిప్యూటీ డిఎంహెచ్వో సాజిదా, డిసిపిఓ పర్వీన్, ఎంపీడీవో సంజీవ్, వైద్యాధికారి శోభ, సూపర్వైజర్ నిర్మల, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్లు నాగరాజు, సతీష్, సఖి అడ్మిన్ లక్ష్మి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, మహిళాశక్తి కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత, ప్రధానోపాధ్యాయులు రవీందర్,కార్యదర్శి విజయ, పాల్గొన్నారు.






# మరోసారి తన బలహీతను బయటపెట్టిన కోహ్లీ

ఆస్ట్రేలియాతో ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న పింక్ బాల్ టెస్ట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(7) తీవ్రంగా నిరాశపరిచాడు. మరోసారి తన బలహీతను బయటపెట్టిన కోహ్లీ.. స్లిప్‌లో స్టీవ్ స్మిత్‌కు సునాయస క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని వెంటాడి మూల్యం చెల్లించుకున్నాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సెంచరీతో ఆకట్టుకున్న కోహ్లీ..పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. విరాట్ కోహ్లీ ఔటవ్వడంపై టీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ ఆడటంలో కోహ్లీ ఇబ్బంది పడుతున్నాడని, ఈ బలహీనతను అధిగమించేందుకు కూడా ప్రయత్నించడం లేదని పేర్కొన్నాడు. ఈ బలహీనత కారణంగానే టెస్ట్‌ల్లో కోహ్లీ యావరేజ్ తగ్గిందని అభిప్రాయపడ్డాడు. 'విరాట్ కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ దిగజారడానికి ప్రధాన కారణం ఒకటి ఉంది. అంతకుముందు 50 ప్లస్ ఉండే అతని యావరేజ్ 48కి పడిపోయింది. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలను ఆడే బలహీనత కోహ్లీని వెంటాడుతోంది. మరీ ముఖ్యంగా.. ఆ బలహీనత నుంచి బయటపడేందుకు కూడా కోహ్లీ ప్రయత్నించకపోవడం అతని మొండితనంలా అనిపిస్తోంది.'అని మంజ్రేకర్ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ గణంకాలకు సంబంధించిన పోస్ట్‌లు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఏడాది కోహ్లీ ఒక సెంచరీతో పాటు హాఫ్ సెంచరీ మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా.. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకు ఆలౌటైంది. యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42) విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆదుకోవడంతో భారత్ గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. కేఎల్ రాహుల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 37), శుభ్‌మన్ గిల్(51 బంతుల్లో 5 ఫోర్లతో 31) పర్వాలేదనిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/48) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు తీసారు. కోహ్లీతో పాటు యశస్వి జైస్వాల్(0), రోహిత్ శర్మ(3) దారుణంగా విఫలమయ్యారు.



# ఆసియా కప్ 2024 టోర్నీలో ఫైనల్ చేరిన భారత యువ జట్టు



అండర్ 19 ఆసియా కప్ 2024 టోర్నీ భారత యువ జట్టు ఫైనల్ చేరింది. శ్రీలంక అండర్ 19 జట్టుతో శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో భారత అండర్ 19 జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టీమిండియా యువ సెన్సేషన్, 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ(36 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67) మరోసారి విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46.2 ఓవర్లలో 173 పరుగులకు కుప్పకూలింది. శ్రీలంక బ్యాటర్లలోలాక్విన్ అబే సింఘే(110 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో రాణించగా.. శారుజన్ షణ్ముగనాథన్(78 బంతుల్లో 2 ఫోర్లతో 42) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో చేతన్ శర్మ(3/34) మూడు వికెట్లు తీయగా.. కిరణ్, ఆయుష్ మాత్రే రెండేసి వికెట్లు పడగొట్టారు. యుధజిత్ గుహ, హార్దిక్ రాజ్‌కు చెరో వికెట్ దక్కింది. అనంతరం భారత అండర్ 19 జట్టు 21.4 ఓవర్లలోనే 3 వికెట్లకు 175 పరుగులు చేసి 170 బంతులు మిగిలి ఉండగానే విజయాన్నందుకుంది. వైభవ్ సూర్యవంశీతో పాటు ఆయుష్ మాత్రే(28 బంతుల్లో 7 ఫోర్లతో 34) రాణించాడు. కెప్టెన్ మహమ్మద్ అమాన్(26 బంతుల్లో 2 ఫోర్లతో 25 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. శ్రీలంక బౌలర్లలో విహాస్, విరన్, ప్రవీణ్ తలో వికెట్ తీసారు. 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మరోసారి 5 సిక్సర్లతో అలరించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 1.10 కోట్లు పలికి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ.. ఈ టోర్నీ తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్‌లో ఒక్క పరుగే చేసిన ఈ చోటా సూరీడు.. జపాన్‌తో 23 పరుగులకే వెనుదిరిగాడు. యూఏఈతో జరిగిన మూడో మ్యాచ్‌లో మాత్రం తన అసలు సిసలు బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. 46 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 పరుగులతో అజేయంగా నిలిచాడు. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో అదే జోరు కనబర్చాడు. రాజస్థాన్ రాయల్స్ ఈ చోటా సూరీడుని కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. 13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వేలంలో అమ్ముడైన ఆటగాడిగా ఈ బీహార్ కుర్రాడు రికార్డ్ సాధించాడు. అంతేకాకుండా అండర్ 19 క్రికెట్ చరిత్రలోనే అతి పిన్నవయస్కుడిగా కూడా నిలిచాడు. డిసెంబర్ 10న దుబాయ్ వేదికగా జరిగే ఫైనల్లో బంగ్లాదేశ్ జట్టుతో భారత్ తలపడనుంది. పాకిస్థాన్‌తో జరిగిన తొలి సెమీఫైనల్లో ఆ జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# చరిత్ర సృష్టించిన మిచెల్ స్టార్క్



**అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న డే/నైట్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 44.1 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌటైంది. నితీశ్ కుమార్ రెడ్డి (42బీ 54 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్. కేఎల్ రాహుల్ (37బీ 64 బంతుల్లో, 6 ఫోర్లు), శుభ్‌మన్ గిల్ (31బీ 51 బంతుల్లో, 5 ఫోర్లు), రవిచంద్రన్ అశ్విన్ (22బీ 22 బంతుల్లో, 3 ఫోర్లు), రిషభ్ పంత్ (21బీ 35 బంతుల్లో, 2 ఫోర్లు) రాణించారు. మిగిలిన బ్యాటర్లు ఎవరూ రెండంకెల స్కోరు అందుకోలేకపోయారు. యశస్వీ జైస్వాల్, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా డకౌటయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ (6/48) ఆరు వికెట్లతో విజృంభించాడు. ప్యాట్ కమిన్స్ (2/41), స్కాట్ బొలాండ్ (2/54) చెరో రెండు వికెట్లు తీశారు. అయితే ప్రధాన బ్యాటర్లు వికెట్లు తీసి టీమిండియాను దెబ్బకొట్టిన స్టార్క్ అరుదైన ఘనత సాధించాడు. పింక్ బాల్ టెస్టుల్లో అయిదు వికెట్ల ఘనతను నాలుగు సార్లు సాధించిన ఏకైక బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు.డే/నైట్ టెస్టుల్లో ఓ ఇన్నింగ్స్‌లో ఏ బౌలర్ రెండు కంటే ఎక్కువ సార్లు అయిదు వికెట్లను సాధించలేకపోయాడు. కానీ స్టార్క్ ఏకంగా నాలుగు సార్లు ఈ ఘనత సాధించాడు. కాగా, భారత్‌పై ఓ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు పడగొట్టడం స్టార్క్‌కు ఇదే తొలిసారి. కాగా, స్టార్క్ ఓవరాల్‌గా తన టెస్టు కెరీర్‌లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. 14.1 ఓవర్లు బౌలింగ్ చేసిన స్టార్క్ 48 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు 2016లో శ్రీలంకపై 50 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టిన రికార్డు తన అత్యుత్తమంగా ఉండేది.**

# పింక్ బాల్ టెస్ట్‌లో తేలిపోయిన టీమిండియా

- విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆడుకున్న నితీష్ కుమార్ రెడ్డి
- తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు
- భారీ స్కోరు దిశగా ఆస్ట్రేలియా..



ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా తొలి రోజు తేలిపోయింది. మొదట బ్యాటింగ్ లో విఫలమైన భారత్.. ఆ తర్వాత బౌలింగ్ లో కూడా పస చూపలేకపోయింది. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 33 ఓవర్లలో వికెట్ నష్టపోయి 86 పరుగులు చేసింది. ప్రస్తుతం మరో 94 పరుగులు వెనుకబడి ఉంది. మార్నస్ లబుషేన్ (67 బంతుల్లో 20 నాటౌట్‌బీ 3 ఫోర్లు), నాథన్ మెక్ స్వీని (97 బంతుల్లో 38 నాటౌట్‌బీ 6 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. వీరిద్దరు అజేయమైన రెండో వికెట్ కు 62 పరుగులు జోడించారు. ఉస్మాన్ ఖవాజ (13) వికెట్ ను భారత బౌలర్లు సాధించారు. అంతకుముందు టీమిండియా బ్యాటర్లు తేలిపోయారు. మరోసారి తెలుగు తేజం, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42) విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆదుకోవడంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేయగలిగింది.నితీష్ కుమార్ రెడ్డితో పాటు కేఎల్ రాహుల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 37), శుభ్‌మన్ గిల్(51 బంతుల్లో 5 ఫోర్లతో 31) పర్వాలేదనిపించారు. విరాట్ కోహ్లీ(7), రోహిత్ శర్మ(3) దారుణంగా విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/48) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ప్యాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. మిచెల్ స్టార్క్ వేసిన ఇన్నింగ్స్ ఫస్ట్ బాల్‌కే యశస్వి జైస్వాల్ ఎల్బీగా వెనుదిరిగాడు. దాంతో భారత్ పరుగుల ఖాతా తెరవకుండానే వికెట్ కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన శుభ్‌మన్ గిల్‌తో కలిసి మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ ఆచితూచి ఆడాడు. మంచి బంతులను గౌరవించిన ఈ జోడీ చెడ్డవాటిని బౌండరీలకు తరలించింది. 69 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని మిచెల్ స్టార్క్ విడదీసాడు. హాఫ్ సెంచరీకి చేరువైన రాహుల్(37)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన కోహ్లీ(7) కూడా స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే నిలకడగా ఆడుతున్న శుభ్‌మన్ గిల్(31)ను స్కాట్ బోలాండ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో భారత్ 82/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే రోహిత్ శర్మ(3)ను స్కాట్ బోలాండ్.. ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. నిలకడగా ఆడుతున్న రిషభ్ పంత్‌ను కమిన్స్ క్యాచ్ ఔట్ చేశాడు. దాంతో భారత్ 109 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో నితీష్ కుమార్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్ దూకుడుగా ఆడారు. ముఖ్యంగా అశ్విన్.. 100 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేశాడు. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని స్టార్క్ విడదీసాడు. అశ్విన్(22)ను వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. అదే ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన హర్షిత్ రాణా(0)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. బుమ్రాతో కలిసి నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడాడు. ట్రేడ్ మార్క్ షాట్స్‌తో అలరించాడు. స్విచ్ హిట్, రివర్స్ స్వీప్, కవర్ డ్రైవ్‌లతో బౌండరీలు రాబట్టాడు. బుమ్రాను కమిన్స్ ఔట్ చేయగా.. దూకుడుగా ఆడే క్రమంలో స్టార్క్ బౌలింగ్‌లో నితీష్ క్యాచ్ ఔటయ్యాడు. దాంతో భారత తొలి ఇన్నింగ్స్‌కు తెరపడింది. పెర్త్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో నితీష్ ఇలానే దూకుడుగా ఆడి భారత్‌కు మెరుగైన స్కోర్ అందించాడు.

# కొంతమంది కామెంటేటర్లు జట్టును తప్పుగా అర్థం చేసుకున్నారు

## జట్టు చీలిక పుకార్లపై కెప్టెన్ పాట్ కమిన్స్ స్పష్టత




ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో చీలిక పుకార్లపై వస్తున్న వార్తలపై కెప్టెన్ పాట్ కమిన్స్ స్పష్టతనిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆ పుకార్లలో ఏ మాత్రం నిజం లేదని, జట్టు చుట్టూ ఉన్న పరిసరాలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు.పెర్త్ టెస్టులో 3వ రోజు అనుభవజ్ఞుడైన పేసర్ జోష్ హాజిల్‌వుడ్ చేసిన ఒక వ్యాఖ్య కారణంగా ఆస్ట్రేలియా డ్రెస్సింగ్ రూమ్‌లో విభజన ఉందన్న ఊహాగానాలు మొదలయ్యాయి. హాజిల్‌వుడ్ మాట్లాడుతూ, "బ్యాటర్‌లలో ఎవరికైనా ఆ ప్రశ్న అడగండి. నేను ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాను. ఫిజియోతో కొన్ని చికిత్సలు చేసుకుంటున్నాను. తదుపరి టెస్టుపై దృష్టి పెట్టాను," అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన కమిన్స్, "జట్టు చాలా బాగా ఉంది. కొంతమంది కామెంటేటర్లు జట్టును తప్పుగా అర్థం చేసుకున్నారు. టీమ్ అందరి మద్దతుతో పటిష్టంగా ఉంది. జట్టులో ఏ విభజన లేదని స్పష్టం చేస్తున్నాను," అని అన్నారు.భారత జట్టుతో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ మొదటి టెస్టులో, ఆస్ట్రేలియా తక్కువ స్కోరుకే ఆలౌటైనప్పటికీ, భారత్ విజృంభించి 295 పరుగుల తేడాతో విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో, రెండో టెస్టుకు ఆస్ట్రేలియా పేసర్ జోష్ హాజిల్‌వుడ్ గాయం కారణంగా ఆడలేకపోతుండటంతో, స్కాట్ బోలాండ్‌ను జట్టులో చేర్చారు.ఆస్ట్రేలియా ప్లేయింగ్ ఎలెవన్‌ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచ్ మార్ష్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, స్కాట్ బోలాండ్.

### రూమర్స్‌కు చెక్ పెట్టిన

# ఐశ్వర్య.. అభిషేక్

### - ఒకే ప్రేమ్‌లో ఇద్దరు



బాలీవుడ్ స్టార్ జంట ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ వార్తలపై ఇద్దరూ ఎప్పుడూ బహిరంగంగా స్పందించలేదు. తాజాగా ఈ రూమర్స్‌కు చెక్ పెడుతూ ఐశ్వర్య అభిషేక్ జంట ఒకే ఫ్రేమ్‌లో దర్శనమిచ్చారు. వీరిద్దరూ కలిసి తాజాగా ఓ ఈవెంట్‌కు హాజరయ్యారు. ఇద్దరూ బ్లాక్ డ్రెస్‌లు ధరించి ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. ఐశ్వర్య తల్లి బృంద్య, అను రంజన్‌తో కలిసి ఈ స్టార్ జంట సెల్ఫీలు దిగారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ జంట విడాకులు తీసుకోబోతున్నదంటూ ఇటీవల వార్తలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అభిషేక్ నటి నిమ్రత్ కౌర్‌తో రిలేషన్‌లో ఉన్నాడని.. ఈ క్రమంలోనే ఐష్ నుంచి విడిపోనున్నట్లుగా బాలీవుడ్ కోడై కూస్తున్నది. ఈ క్రమంలోనే ఏ పార్టీకి హాజరైనా బచ్చన్ ఫ్యామిలీ కుటుంబంతో సహా హాజరవుతున్నా.. ఐశ్వర్య మాత్రం కూతురు ఆరాధ్యతో కలిసి వేరుగా హాజరవడం ఈ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్లయ్యింది. అలాగే, ఒక్కగానొక్క కూతురు ఆరాధ్య బర్త్ డే వేడుకలకు సైతం అభిషేక్ దూరంగా ఉన్నాడు. దీంతో ఈ జంట త్వరలో విడాకులు తీసుకోవడం ఖాయం అని అందరూ భావించారు. ఇంతలోనే ఇద్దరూ ఓ కార్యక్రమానికి హాజరై ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు.



అల్లు అర్జున్ -సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. ఈ పాన్ ఇండియా సినిమా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై రికార్డుల వేట మొదలుపెట్టింది. పుష్ప 2 ది రూల్ రిలీజైన అన్ని సెంటర్లలో దాదాపు హౌస్‌ఫుల్ షోలతో విజయవంతంగా స్క్రీనింగ్ అవుతోంది. ఇప్పటికే ఓపెనింగ్ డేన నైజాం ఏరియాలో ఈ చిత్రం రూ.30 కోట్లు షేర్ రాబట్టి.. ఆర్ఆర్ఆర్ (రూ.23.38 కోట్లు)పై ఉన్న రికార్డును అధిగమించినట్టు వార్తలు వచ్చాయి. తాజాగా మరో అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకుందని బీటౌన్ సర్కిల్ కథనం. జవాన్ ఫస్ట్‌డే రూ.65 కోట్లు వసూళ్లు రాబట్ట గా.. పుష్ప 2 రూ.67 కోట్లతో రికార్డ్‌ను బీట్ చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలు స్తోంది. ఈ లెక్కన పుష్ప2 బాక్సాఫీస్ రికార్డుల మోతఖాయమని పుష్ప రాజ్ చెప్పకనే చెబుతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకె క్కించిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భర ద్వాజ్, రావురమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

## షారుఖ్‌ఖాన్ రికార్డు

# బద్దలుకొట్టిన అల్లుఅర్జున్



## రెడ్ డ్రెస్‌లో

# మత్తెక్కిస్తున్న ఇస్మార్ట్ నభా

'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. ఈ అమ్మడు తెలుగులో ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. మొదటి సినిమాతో నటిగా మంచి పేరు సొంతం చేసుకున్న నభా ఆ తర్వాత సినిమాల్లో అందాల ఆరబోత చేయడం ద్వారా గ్లామర్‌తో మెప్పించింది. మొత్తానికి ఈ అమ్మడు టాలీవుడ్‌లో మంచి కమర్షియల్ హీరోయిన్‌గా నిలిచింది. ఈ అమ్మడు పూరి జగన్నాధ్ దర్శకత్వంలో చేసిన ఇస్మార్ట్ శంకర్ భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో మరింతగా పాపులారిటీ సొంతం చేసుకుంది. కానీ కరోనా వల్ల ఆ సినిమా హిట్‌ను నభా క్యాష్ చేసుకుని మరిన్ని ఆఫర్లు దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత పెద్దగా సినిమాల్లో కనిపించని నభా నటేష్ మళ్లీ బిజీ అయ్యింది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. ఈ ఏడాది డార్లింగ్ అనే వెబ్ కంటెంట్‌తో ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన నభా నటేష్ వచ్చే ఏడాదిలో రెండు మూడు సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ ఈ అమ్మడు సినిమా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. రెగ్యులర్‌గా ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మరోసారి తన అందమైన ఫోటోలను నభా షేర్ చేయడంతో వార్తల్లో నిలిచింది.

అందాల నభా నటేష్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెడ్ డ్రెస్‌లో నభా థైస్ అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షో తో మతి పోగొడుతోంది. కవ్వించే ఆ చూపులకు ఎంతటి వారు అయినా మతి పోయి కింద పడిపోవాల్సిందే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. సోషల్ మీడియాలో మరోసారి ముద్దుగుమ్మ నభా నటేష్ అందాల ఆరబోత ఫోటోలు వైరల్ కావడం జరిగింది. ఇంతటి అందగత్తెకు ఆఫర్లు ఆశించిన స్థాయిలో రాకపోవడం విడ్డూరంగా ఉందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు లో ఇప్పటి వరకు నభా నటేష్ నన్ను దోచుకుందువటే, అదుగో, ఇస్మార్ట్ శంకర్, డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో సినిమాలు చేసింది. ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న స్వయంభూ సినిమాలోనూ నభా నటేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగులో ఈమెకు నటిగా, అందాల ఆరబోత విషయంలో పాజిటివ్ మార్కులు దక్కాయి. కానీ లక్ కలిసి రాపోవడంతో ఆఫర్లు అంతంత మాత్రంగానే వస్తున్నాయి. ముందు ముందు అయినా ఈ అమ్మడికి మంచి ఆఫర్లు దక్కుతాయా అనేది చూడాలి.

## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న నాగచైతన్య, శోభిత దంపతులు



అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరి వివాహ అంగరంగ వైభవంగా జరిగింది. తాజాగా నూతన జంట శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. అక్కినేని నాగార్జునతో కలిసి చైతూ-శోభిత జంట శుక్రవారం శ్రీశైలం వెళ్లారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం చేశారు.

# ఓటీటీలోకి కంగావా

### - ఓలుక్కేయండి మరీ..!

సూర్య హీరోగా శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కంగువా' ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా ప్రేక్షకుల ముందు కువచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. డిసెంబరు 8న ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. ఈ మేరకు ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్టర్‌ను పంచుకుంది. తెలుగు తోపాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో ఇది అందుబాటులో ఉండనున్నట్లు తెలుస్తోంది. విశాపటానీ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాబీదేవోల్ విలన్ గా కనిపించారు. ఫ్రాన్సిస్ (సూర్య) గోవాలో ఓ బౌంటీ హంటర్. పోలీసులు కూడా చేయలేని పనుల్ని చేసి, అందు కుగానూ వాళ్ల నుంచి డబ్బు తీసుకుంటూ కాలం గడుపు తుంటాడు. ఏంజెలా (దిశా పటానీ)దీ ఇదే పని. ఒకప్పుడు వీరిద్దరూ ప్రేమికులే. ఆ తర్వాత విడిపోయి ఎవరి దారులు వాళ్లు చూసుకుంటారు. ఫ్రాన్సిస్, తన స్నేహితుడు (యోగిబాబు)తో కలిసి ఓ బౌంటీ హంటింగ్ పనిపై ఉన్నప్పుడే జీటా అనే బాలుడిని కలుసుకుంటారు. ఫ్రాన్సిస్,



జీటా కలుసుకోగానే ఇద్దరికీ ఏదో తెలియని సంబంధం ఉన్న భావన కలుగుతుంది. ఆ తర్వాత ఆ బాలుడి ప్రాణానికి ప్రమాదం ఉందని అర్థమవుతుంది. మరి జీటాని కాపాడటానికి ఫ్రాన్సిస్ ఎలాంటి సాహసాలు చేశాడు. ఈ జీటాని వెంటాడుతున్నది ఎవరు? ఫ్రాన్సిస్, జీటా, 1070 సంవత్సరాల నాటి ప్రణవకోన యువరాజు కంగువా (సూర్య)కి మధ్య సంబంధం ఏమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమాపై ఓ లుక్కేయాల్సిందే!